క్లుప్తంగా

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ తదితరులు

బాలానగర్: తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, దివంగత కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాండు ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం ఫతేనగర్‌లోని భగత్‌సింగ్ పార్కులోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, సూరజ్‌తివారి, కె. రాజు, కె. రమేష్, నర్సింగ్‌రావు, కిట్టు, మధు, ప్రకాష్ ముదిరాజ్, అస్లాం, శివ చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి పెద్దపీట

- కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్ అభివృద్ధికి 15 ఏళ్ల నుంచి పెద్దపీట వేస్తున్నామని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. శనివారం శాంతినికేతన్ కాలనీలో రూ. 18 లక్షల వ్యయంతో డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి కటకటతో ప్రజలు అల్లాడుతుండే రిజర్వాయర్లు ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించినట్లు గుర్తు చేశారు. 15 నెలల నుంచి నిధులు లేక మిగిలిన అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదన్నారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ, సూపర్ వైజర్ లక్ష్మణ్‌యాదవ్, రమేష్, నాయకులు కర్రె జంగయ్య, మేకల హరినాథ్, మక్కాల సత్యనారాయణ, బుర్రి యాదగిరి, పిట్ల రాజు, ఎల్లయ్య, ప్రదీప్, శ్రీధర్, నరసింహ, శ్రీను, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోను తనిఖీ చేసిన ఆర్‌ఎం



డిపోను తనిఖీ చేస్తున్న ఆర్‌ఎం సుచరిత తదితరులు

మూసాపేట: కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోను శనివారం ఆర్‌ఎం ఎన్. సుచరిత తనిఖీ చేశారు. అన్ని విభాగాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని, డ్రైవర్, కండక్టర్, మెకానిక్‌లకు పలు సూచనలు అందజేశారు. డిపో అభివృద్ధికి తమ వంతు సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం అపర్ణ కల్యాణి, డిపో మేనేజర్ హరి, డిపో ట్రాఫిక్ అసిస్టెంట్ శ్రీలత, మెకానికల్ ఇంజినీర్ బాలరాజు, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సన్మానం

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సచివాలంలో శనివారం వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి సన్మానించారు. కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ రావు, కుమార్‌యాదవ్, బొల్లం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



దోమల నివారణకు చర్యలేవి?

- చెరువుల్లో పేరుకుపోతున్న గుర్రపు డెక్కతో దోమలు వృద్ధి
- చర్యలు తీసుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న కాలనీల ప్రజలు



గుర్రపు డెక్క ఏపుగా పెరిగి దోమలకు ఆవాసంగా మారిన ఆల్విన్‌కాలనీ పరికి చెరువు

ఆల్విన్‌కాలనీ: దోమలు నీరు నిల్వ ఉన్న ప్రతి చోటా ఎక్కువగా వృద్ధి చెంది స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దోమల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన ఎంటమాలజీ సిబ్బంది నాణ్యత లేని రసాయనాల పిచికారీతో ప్రయోజనం ఉండటం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై చెత్త కుప్పలు, మురుగు నీటి నిల్వలు పేరుకుపోయి ఉన్నాయి. చెరువుల్లో గుర్రపు డెక్క పేరుకుపోయి మైదానాలను తలపిస్తూ దోమలకు ఆవాసంగా మారాయి. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ, పరికి చెరువులో గుర్రపుడెక్క ఏపుగా పెరిగింది. చెరువు ఆనవాళ్లు కూడా కనిపించకుండా పచ్చని క్రీడా మైదానాన్ని తలపిస్తున్నది. మురుగునీరు కలుషిత జలాలు చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయి. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ ఆలితలాబ్, కిందికుంట చెరువులలో పేరుకుపోయిన వ్యర్థ జలాలతో దోమలు వృద్ధి చెందుతూ స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షాలకే దోమల వృద్ధి ఇంతగా ఉంటే భారీ వర్షాలు కురిసినప్పుడు మా పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వేసవి కాలంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు, సిబ్బంది చెరువులలో, నాలాల్లో పేరుకుపోయి వ్యర్థ జలాలు, గుర్రపుడెక్కను తొలగించాల్సి ఉండి కూడా మొద్దునిద్ర వీడలేదని స్థానిక సంక్షేమ సంఘాల సభ్యులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం అయితే చాలు కాలనీ, బస్తీల్లో దోమల బెడదతో సాయంత్రం 4 గంటల నుంచే తలుపులు, కిటికీలు మూసి వేయాల్సిన పరిస్థితి నెలకొంది.

తగిన చర్యలు తీసుకోవాలి

దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయకుండా తాత్సార్యం చేస్తున్నారు. ఎన్నో రోజులుగా దోమల బెడదతో సతమతమవుతున్నాం. పరికి చెరువులో గుర్రపు డెక్కను పూర్తి స్థాయిలో తొలగించకుండానే ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశారు. పిచికారీ చేస్తున్న మందులో కూడా నాణ్యత పాటించకపోవడం వల్లే దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలి.

– చంద్రశేఖర్‌రెడ్డి, తులసినగర్ అధ్యక్షుడు

అవగాహన కార్యక్రమాలు అంతంతే!

వారం, పది రోజులకు ఒకసారి క్షేత్రస్థాయిలో ఎంటమాలజి సిబ్బంది, సంబంధిత ఉన్నతాధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టాలి. ప్రముఖులు ఉండే కాలనీల్లోనే ఫాగింగ్ చేస్తున్నారన్న ఆరోపణలు సిబ్బందిపై ఉన్నాయి. నాణ్యత లేని రసాయనాలు దోమలపై ఎటువంటి ప్రభావం చూపటం లేదని పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ కోసం డీజిల్ వినియోగిస్తున్నట్లు చూపుతూ లక్షల రూపాయలు నొక్కేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అపరిశుభ్రంగా ఉన్న సిక్కు కాలనీ

చెరువు సుందరీకరణ పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మోతీనగర్: సున్నం చెరువు సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కార్పొరేటర్ సబిహా బేగం, అన్ని విభాగాల అధికారులతో కలిసి చెరువు అభివృద్ధి ప్రాంతాన్ని పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, అత్యంత సుందరీకరణగా తీర్చిదిద్ది చుట్టూ మొక్కలు కూడా నాటాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ వాటర్‌వర్క్స్, హైడ్రా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గంలోని చెరువులను అభివృద్ధి చేయడానికి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచే ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి చెరువులో కూడా మంచినీరు ఉండేటట్లు ఎక్కడికక్కడ ఎస్టీపీ ప్లాంట్లు కూడా నిర్మిస్తున్నామని, అవి పూర్తయితే శుద్ధి చేసిన నీరే ప్రవహిస్తుందన్నారు. దీంతో దోమల బెడద కూడా తగ్గుతుందని వివరించారు. కార్యక్రమంలో హైడ్రా అధికారులు, జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులు పాల్గొన్నారు.

లక్ష తులసీ దళార్చన పూజ



మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు సమీపంలోని శ్రీరంగధాముని ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం లక్ష తులసీ దళార్చన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం విష్ణు సహస్ర నామ పారాయణం, అభిషేకాలు, అర్చనలు వంటి పూజా కార్యక్రమాలు విశేషంగా జరిగాయి. ఆదివారంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం చక్రతీర్థోత్సవం, పుష్పయాగం, ఊంజల్ సేవ వంటి పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: రైతు భరోసా నిధుల పంపిణీలో ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని బీజేపీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా నిధులను విడుదల చేసిన ప్రభుత్వం జిల్లాలోని మేడ్చల్, దుండిగల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్, మేడిపల్లి మండలాల్లోని రైతులకు ఎందుకు విడుదల చేయలేదో వివరించాలని డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రామాలను సమీపంలోని మున్సిపాలిటీల్లో విలీనం చేసినప్పటికీ.. ఇవన్నీ గ్రామీణ ప్రాంతంగానే ఉన్నాయన్నారు. ఇక్కడి రైతులే కూరగాయలు, ధాన్యం, పప్పులు, ఇతర వాణిజ్య పంటలు పండిస్తూ.. నగరానికే అన్నం పెడుతున్నారన్నారు.

నేడు సంకల్ప సభ

మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ పదవీ కాలానికి ఏడాది పూర్తైన సందర్భంగా ఆదివారం ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించనున్నట్లు మల్లారెడ్డి తెలిపారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప సభ కరపత్రాన్ని విడుదల చేశారు.

యోగాతో ఆరోగ్యం

- ప్రాముఖ్యతను వివరించిన గురువులు
- పెద్ద ఎత్తున పాల్గొన్న యువత, పెద్దలు

కూకట్‌పల్లి(జోన్‌బృందం): అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో యోగా వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. యోగా గురువులు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఒత్తిళ్లకు గురవుతున్నారని, అటువంటి ఒత్తిళ్ల నుంచి బయటకు వచ్చేందుకు యోగా దోహదపడుతుందన్నారు. యోగా మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై ఉందని వివరించారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు యొక్క సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం చక్కటి వేదికగా పనిచేస్తుందని అన్నారు.



కూకట్‌పల్లి దేవిస్థాన్ హోమ్స్‌లో ఆసనాలు వేస్తున్న అపార్టుమెంట్ వాసులు



కూకట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో యోగాలో విద్యార్థులు



వీకేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో కాంతారావు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల



యోగా వేడుకల్లో పాల్గొన్న జగన్ గురూజీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జస్వంత్



ఆల్విన్‌కాలనీ శిశు మందిర్‌లో ..



యోగా గురువు బాబూరావును సన్మానిస్తున్న బాలానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది



భరత్‌నగర్ కాలనీ పార్కులో ..



శ్రీహరి నగర్‌లోని కిడ్జీ స్కూల్‌లో..



కేపీహెచ్‌బీ మహిళా పార్కులో ..



జేఎన్‌టీయూలో పాల్గొన్న వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు

కలెక్టరేట్‌లో యోగా దినోత్సవం

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవరణలో అధికారులు, ఉద్యోగులు యోగా దినోత్సవం సందర్భంగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరీ మాట్లాడుతూ.. ఆరోగ్యం శ్రేయస్సు కోసం యోగా అభ్యాసాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శారీరక, మానసిక శ్రేయస్సుకు యోగా ఒక మార్గమని, ఆరోగ్యకరమైన జీవితం కోసం జీవనశైలి మార్పు కోసం రోజువారీ జీవితంలో యోగాను అంతర్భాగంగా స్వీకరించాలని ఉద్యోగులకు ఆమె సూచించారు.

జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

బాలానగర్: జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ అడ్మిషన్స్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ బాలునాయక్ శనివారం తెలిపారు. పలువురు అభ్యర్థుల కోరిక మేరకు ఉపకులపతి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 1215 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జడ్జి శ్రీదేవిని కలిసిన కలెక్టర్ మనుచౌదరి



సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా కోర్టు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్ జడ్జి శ్రీదేవిని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి తిరుపతి, 3వ అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి వెంకటేశ్వరరావులను కూడా ఆయన కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేశారు.

జయశంకర్ స్ఫూర్తిని కొనసాగించాలి

వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నేతలు



బాలాజీనగర్ డివిజన్ ఆంజనేయ నగర్‌లో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు

స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొత్తపల్లి జయశంకర్ అని వక్తలు అన్నారు. శనివారం వర్ధంతి సందర్భంగా పార్టీల నాయకులు, కాలనీల్లో శనివారం ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నేటి యువత ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.

– కూకట్‌పల్లి (జోన్‌బృందం)



వివేకానందనగర్ డివిజన్‌లో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎల్లమ్మబండలో నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు తదితరులు



విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



బాలానగర్‌లో.. కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తదితరులు



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ తదితరులు